తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

వేద VEDA

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

సంపుటి : 11 | సంచిక : 207 | గురువారం | 23 జూలై 2026 | www.vedanews.net.in | ఖమ్మం

## మహిళలకు గుడ్‌న్యూస్ – నెలకు రూ.56వేల జీతంతో ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు!



ఇండియన్ ఆర్మీలో చేరి, దేశానికి సేవ చేయాలని ఆశపడుతున్న మహిళా అభ్యర్థులకు గుడ్‌న్యూస్'. భారత సైన్యం ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్ 125వ కోర్సుకు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సులోకి అర్హత కలిగిన అవివాహిత మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే ఈ నియామకం షార్ట్ సర్వీస్ కమిషన్ (నాన్-టెక్నికల్) కింద జరగనుంది. అర్హులైన గ్రాడ్యుయేట్లు. ఆగస్టు 21వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సులో ఎన్ని పోస్టులు ఉన్నాయి? ఎవరు అర్హులు? సహా మొత్తం వివరాలు ఈ కథనంలో చూద్దాం.

**కోర్సు వివరాలు:** ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్ 125వ కోర్సు (ఏప్రిల్ 2027)

### కేటగరీ వారీగా ఖాళీలు:

- ఎన్‌సీసీ మహిళలు: 05 పోస్టులు
- ఆర్మీ సర్వీస్ బ్యాటిల్ క్యాజువాలిటీస్: 01 పోస్టు
- మొత్తం పోస్టుల సంఖ్య: 06

### అర్హతలు:

**ఎన్‌సీసీ మహిళలు:**

ఈ పోస్టులకు అప్లై చేయాలనుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా సమానమైన అర్హత కలిగి ఉండాలి. అలాగ ఎన్‌సీసీ సీనియర్ డివిజన్/వింగ్‌లో నిర్దిష్ట కాలం సేవ చేసి, ఎన్‌సీసీ 'C' సర్టిఫికెట్ పరీక్షలో కనీసం 'B' గ్రేడ్ సాధించి ఉండాలి. ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్న వారు కూడా నియామక ప్రక్రియ దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2026 (ఆన్‌లైన్) | వివరాలకు: www.joinindianarmy.nic.in

## ఓఎన్‌జీసీలో 'ఇంజినీర్' ఉద్యోగాలు – లక్షన్నరకు పైగా వేతనం!




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వం రంగ సంస్థలో ఒకటైన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) నుంచి మంచి జాబ్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 52 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు సంవత్సరానికి నెలకు రూ.60,000 నుండి రూ.1,80,000 వరకు జీతం లభిస్తుంది. వీటికి బీఈ/బీటెక్//ఎంటెక్//ఎమ్మెస్సీతో అప్లై చేసుకోవచ్చు.

### పోస్టుల వివరాలు :

**పోస్టు – ఇంజినీర్**

**ఖాళీలు : 48**

### అర్హతలు :

ఈ పోస్టులకు అప్లై చేయాలనుకునే అభ్యర్థులు 60 శాతం మార్కులతో పెట్రోలియం/ అప్లైడ్ పెట్రోలియం /మెకానికల్/ కెమికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచులలో ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.

### వయసు :

అభ్యర్థుల వయసు 26 ఏళ్లు మించకూడదు, ఓబీసీ(ఎన్‌సీఎల్)లకు 3 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 నుంచి 15ఏళ్ల వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

### ముఖ్యమైన తేదీలు : –

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది **జూలై 31, 2026**

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఉండే తేదీ **సెప్టెంబర్ 6, 2026**

### అధికారిక వెబ్‌సైట్ :

www.ongcindia.com

మొత్తం పోస్టులు: 52 | UR: 24 | OBC (NCL): 12 | SC: 9 | ST: 2 | EWS: 5

## నీట్‌లో సరైన ర్యాంకు రాలేదా? – ఇంకా ఎన్ని అవకాశాలో!

ఎంబీబీఎస్ సీటు రాకపోయినప్పటికీ వైద్య రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. BDS, BVSC&AH, BAMS, BHMS వంటి వృత్తి విద్యా కోర్సులు చాలా అందుబాటులో ఉన్నాయి. బాటలో ఏది ఎంచుకున్నా కూడా సరైన ప్రణాళికతో చదివితే, నిబద్ధతతో ముందుకు సాగితే భవిష్యత్తు ఉజ్వలంగానే ఉంటుంది.

### అభిరుచి, సామర్థ్యాలకు అనుగుణంగా ఎంపిక చేసుకోండి

అయితే, ఏ కోర్సును ఎంచుకోవాలి అనేదానికంటే ముందు, విద్యార్థికి ఏందులో ఆసక్తి ఉందనేది చాలా కీలకమైన విషయం. ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలి. తోటి వారు ఫలానా కోర్సు తీసుకున్నారు కాబట్టి నేనూ అదే తీసుకుంటాను అనుకోవడం, లేదంటే నాకు వచ్చిన ర్యాంకుకు ఇదే వస్తుంది కాబట్టి దీని, ఇష్టం లేకపోయినా వాళ్ళే ఎంచుకోవడం సరైన పద్ధతి కాదు. కాబట్టి, ముందుగా ఉన్న అవకాశాలను తెలుసుకోవచ్చు.

### BVSc & AH – ఒక ఉత్తమ అవకాశం

ఎంబీబీఎస్ సీటు రాని వారికి జంతువుల వైద్యంపై ఆసక్తి ఉంటే బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హజ్బెండ్రీ మంచి ఎంపిక. ఇది కేవలం పెంపుడు కుక్కలు, పిల్లులకు చికిత్స చేసే కోర్సు కాదు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, గుర్రాలు వంటి పశువులతో పాటు అవసరమైతే వన్యప్రాణుల ఆరోగ్యాన్ని కూడా చూడాల్సి ఉంటుంది.



### ఈ కోర్సు ప్రత్యేకతలు:

- వెటర్నరీ అనాటమీ, మైక్రోబయాలజీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, పశుపోషణ, మెడిసిన్, సైకాలజీ, ప్రసూతి వైద్యం, సర్జరీ. వంటి అనేక అంశాలు బోధిస్తారు.
- క్లినికల్ శిక్షణతో పాటు తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాలి.
- మొత్తం కోర్సు వ్యవధి: 5.5 సంవత్సరాలు (4.5 + 1 సంవత్సరం ఇంటర్న్‌షిప్)